01ATP22F_01ATP22F.qxd 22-03-2023 PM 10:36 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 23 మార్చి 2023 | పేజీలు : 04

# ప్రత్యేక ప్యాకేజి కింద పరిహారం ఇవ్వండి

**- రైతులతో కలిసి అధికారులను కోరిన పిసిసి మాజీ అధ్యక్షులు శైలజానాథ్**



అధికారితో మాట్లాడుతున్న మాజీమంత్రి శైలజానాథ్

**పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త**

అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్ కాకుండా ప్రత్యేక ప్యాకేజి ఇచ్చి ఆదుకోవాలని మాజీ పిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. పుట్లూరు మండల రైతులతో కలిసి జిల్లా ఉన్నతా ధికారులను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవనశాఖ అధికారి రఘు నాథరెడ్డి, డ్రిప్, ఇరిగేషన్ పిడి ఫిరోజ్‌ఖాన్‌ను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా శైలజానాథ్ మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి రైతులు గతంలో ఎన్నడూలేని విధంగా నష్టపోయారన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఇన్సూరెన్స్ కాకుండా ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరటి, దానిమ్మ, బొప్పాయి, చీనీ, మొక్కజొన్న, టమోట, తదితర పంటలు పూరి ్తగా దెబ్బతిన్నాయన్నారు. ఇందుకు స్పందించిన అధికారులు మాట్లాడుతూ ఇన్సూ రెన్స్‌తో పాటు ప్రత్యే కంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు న్యాయం చేసేం దుకు కృషి చేస్తామని హామి ఇచ్చారు. శైలజానాథ్ వెంట డిసిసి అధ్యక్షులు ప్రతా ప్‌రెడ్డి, పూల ప్రసాద్, విష్ణునారాయణ, కడవకల్లు, ఓబళాపురం,, దోసలేడు, గ్రామాల రైతులు వున్నారు.

**యువగళం వాలంటీర్ల నడుమ**

# పల్లె ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు

**- ఎంతో ఆత్మీయంగా స్వయంగా మిఠాయిలు తినిపించిన పల్లె**



టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్‌కు మిఠాయిలు తినిపిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, మార్చి 22, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్రలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అలుపుసొలుపు లేకుండా వివిధ జిల్లాలకు చెందిన వాలంటీర్లు బాగస్వాములై ఆయన వెంట నడిచారు. కాగా వారి స్వచ్ఛంద సేవకు మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె హర్షం వ్యక్తం చేసి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని స్వయంగా తన చేతులతో మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా బుధవారం ఉగాది పండుగ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజిలునాయుడు, మారుతి, ఆంజినేయులు తో పాటు 80 మంది వాలంటీర్లకు మిఠాయిలు తినిపించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. గత 49 రోజులుగా లోకేష్ వెన్నంటే ఉంటూ 625 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రకు చేయిచేయినందిస్తూ ఆయన వెంట నీడలా సేవలు అందించడం తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని పల్లె కొనియాడారు. మీరు చేసిన ఈ కఠోర శ్రమను టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్‌తో తాము కూడా జీవిత కాలం గుర్తుంచుకుంటామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తూనే మీరు చేసిన ఈ నిరంతర కృషిని గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామని పల్లె వారి ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి వారిని పేరుపేరుగా అడిగి తెలుసుకున్నారు. పాదయాత్ర ఆసాంతం ఎటువంటి కష్టం వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే ఆగమేఘాల మీకు తన వంతు సహాయ సహకారం అందిచడానికి పల్లె ఈ సందర్భంగా వారికి తెలిపారు. పల్లె టిడిపి నాయకులు టిడిపి నాయకులు జెరిపిటి అంజినప్ప, సాంబశివారెడ్డి, బోర్‌వెల్ రమణ, అంజినప్ప, జెరిపిటి ప్రసాద్, షబ్బీర్, చాంద్‌బాష, టిఎన్‌టియుసి నిజాం , మీసేవ సుధాకర్, మండోజి ఆరీఫ్‌ఖాన్, సాదీ నాగరాజు, చంద్రశేఖర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

# కదిరిలో నారా లోకేష్ పాదయాత్ర గ్రాండ్ సక్సెస్

**- సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు**
**- చిన్నచిన్న పొరపాట్లకు మన్నించాలని విజ్ఞప్తి**
**- మీడియా సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్**



మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మార్చి 22 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ కదిరి నియో జక వర్గంలో చేపట్టిన యువగళం పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ అయిం దని, అందు కు సహకరించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ముఖ్యంగా పోలీసు వ్యవస్థకు ప్రత్యేమైన కృతజ్ఞతలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. బుధవారం పట్ట ణం లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీఇయా సమావేశంలో మా ట్లాడు తూ.. యువగళం పాదయాత్రకు కదిరి నియోజకవర్గంలో తెలుగుదేశ ంపార్టీ శ్రేణులు వివిధ వర్గాల ప్రజలు బ్రహ్మరతం పట్టారన్నారు. ముఖ్యంగా కదిరి పట్టణంలో పెద్ద ఎత్తున వ్యాపారస్తులు, వ్యాపార వర్గాలు, టిడిపి శ్రేణులు, పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేశారన్నారు. నా లుగు రోజులపాటు పెద్ద కార్యక్రమంగా భావించామని చిన్నచిన్న లోటు పా ట్లు జరిగి ఉన్నట్లు భావించి నట్లైతే.. మన్నించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నా రు. సాధ్యమైంత వరకు అందరినీ గౌరవించాల్సిన బాధ్యత తమపై ఉందని కొన్ని కారణాల దృష్ట్యా అక్కడక్కడ, చిన్నచిన ్న లోపాలు జరిగాయన్నారు. నాలుగు రోజులపాటు ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ, తమ పార్టీ పట్ల చూ పిన బాధ్యతను మరవలేమని పార్టీ తరుపున మనస్ఫూర్తిగా ధన్యవా దా లు తెలుపుతున్నామన్నారు. కొంత మంది రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినప్పటికీ టీడీ పీ శ్రేణులు సమన్వయంతో వ్యవహరించారని తెలిపారు. చాలా చోట్ల రైతులు వివిధ కార్యక్రమాల ఏర్పాట్లకు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని వారం దరికీ ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. వైసీపీకి చెందిన వారు చేసిన వ్యాఖ్యలపై ఈ సమయంలో స్పందించాల్సిన అవసరం లేదన్నారు. యువ గళం పాదయాత్రను గ్రాండ్ సక్సెస్ చేసిన వారందరికీ మరొక్క సారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతీ సాంప్రదాయాలను గౌరవించుకోవాల్సిన అవసరం ఉంది

**-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్**



పంచాగ శ్రవణం చేస్తున్న దృశ్యం





నృత్య ప్రదర్శనలో ఓ దృశ్యం
కలెక్టర్ దంపతులకు ఉగాది పచ్చడిని ← అందిస్తున్న వేదపండితులు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 22, ప్రభాతవార్త ప్రతినిధి:**

భావితరాలకు స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ సంస్కృతీసాంప్రదాయాలను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని శ్రీసత్యసాయి జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం పుట్టపర్తిలోనిజిల్లా కలెక్టరేట్ నందు స్పందన కళావేదికలో ఉగాది మహోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, స్థానిక వేద పండితులు నాగరాజశర్మ, సత్యనారాయణ, శ్రీనివాస శర్మ బృందం ఆధ్వర్యంలో శోభకృత్ నామ సంవత్సర పంచాంగ పఠనం నిర్వహించారు. అధికారులు సాంప్రదాన వస్త్ర ధారణ ఎంతో అభిలాషనీయంగా, ఆకర్షణీయంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆయన సతీమణి అనిత, మనవడు కిరీటివిరాజ్‌తో పాటు అడిషనల్ ఎస్‌పి రామకృష్ణప్రసాద్ దంపతులు, డిఆర్‌ఓ కొండయ్య, పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, కలెక్టరేట్ ఎఓ వెంకటనారాయణ, తహశీల్దార్లు నవీన్, అనుపమ, జిల్లా అటవీశాఖ అధికారి శివశంకర్‌నాయుడు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్‌కుమార్, అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి, వివిధ శాఖలకుచెందిన అధికారులు, ఉద్యోగులు తదితరులు సంప్రదాయ వస్త్రధారణతో కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే సాంస్కృతిక నృత్యప్రదర్శన, కవిసమ్మేళనం కార్యక్రమం ఉగాది పచ్చడి మరియు ప్రసాద స్వీకరణ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశం ప్రకారం ఇద్దరు అర్చకులకు, మరియు ఒక వేదపండితునికి సన్మానం లాంటి కార్యక్రమాలు ముఖ్యఘట్టాలుగానిలిచాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడి లాగే సంవత్సరం పొడువుగా ఎదురయ్యే మంచిచెడులు, కష్టసుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందన్నారు. తెలుగు నేలపై సంక్షేమ పథకాల తోరణాలు ప్రతి గుమ్మం ముందు శోభిల్లుతున్నాయని, ఆత్మీయ అనుబంధాన్ని గుర్తుచేసే పర్వదినం ఉగాది అన్నారు. ఈ తెలుగు నూతన సంవత్సరం ప్రజలందరి కుటుంబాల్లో సుఖసంతోషాలతో, పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని, సంక్షేమ సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలగొందాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పల్లెసీమలు, పశుసంపద, వ్యవసాయ ఉద్యాన వన పంటలతో సుభిక్షంగా కళకళలాడాలని అభిలాషించారు. వేదపురోహితులు నాగరాజ శర్మ పంచాగ శ్రవణం చేస్తూ ఉగాది పండుగ వసంతాలకు, ఋతువులకు మధ్య అవినాభావ సంబంధం, సూర్యునికి, సకల ఋతువులకు, ప్రాతః, సాయంకాలాది త్రికాలములకు,ఉషోదయం మాతృభారతీయ సాంప్రదాయంప్రకారం చైత్ర శుద్ధ పాడ్యమి (ఉగాది) రోజున సృష్టి జరిగిందని పురాణాల్లో తెలియవచ్చినట్లు పేర్కొన్నారు. ఏదిఏమైనా జడప్రాయమైన జగత్తులో చైతన్యాన్ని మేల్కొల్పి సర్వ మానవాళిలో నూతన ఆశయాలను అంకురింపజేసే శుభదినం ఉగాది అన్నారు. ఈ యేడాది రాశులు, సూర్యచంద్రుల గమనాన్ని బట్టి పంచాంగాన్ని చదివి సర్వ లోకాలకు శుభం కలుగుతుందన్నారు.

### పండితులకు ఉగాది పురస్కారాలు

ప్రతి యేటా ప్రభుత్వం వేదపండితులు, అర్చకులు, కవులకు అందించే ఉగాది పురస్కారాలు జిల్లాకు చెందినముగ్గురికి వరించాయి. ఈ సందర్భంగా అర్చకులు పద్మనాభాచారి (మధుగిరి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం సోమగట్ట, చిలమత్తూరు మండలం) శ్రీనివాసయ్య(శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం మొలకలచెరువు, ముదిగుబ్బ మండలం) శ్రీవెంకటచలపతి శర్మ (శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, పట్నం, కదిరి మండలం)లకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ద్వారా ప్రభుత్వం నుండి రూ.10,116లు పారితోషికంగా ప్రశంసా పత్రం, కండువాలను కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే వేద పురోహితులు నాగరాజా శర్మ బృందాన్ని కూడా ఈ సందర్భంగా ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం ధర్మవరంకు చెందిన శ్రీ లలితా నాట్య కళానికేతన్‌బాపు బాలాజీ ఆధ్వర్యంలో రామలాలిత్యనృత్య కళాకారిణి సాంప్రదాయ దేవి స్తుతి మహిషాసుర మర్ధిని కూచిపూడి నృత్యప్రదర్శన మరియు కవి సమ్మేళనంలో భాగంగా ఉగాది విశిష్టతపై పెనుకొండ మావుటూరు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన తెలుగుపండితులు అమరచంద్రబాబు మరియు బుక్కపట్నం జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన తెలుగుపండితులు మాణిక్యం ఇషాక్ ఉగాదిపై చేసిన కవితా గానం ఎంతగానో ఆకట్టుకుంది. చివరగా ఉగాది పచ్చడి , సంప్రదాయ ప్రసాదాలను సభికులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, పలువురు పాత్రికేయులు, ముస్లిం మైనారిటీ అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలుగుదనం ఉట్టిపడిన ఉగాది సంబరాలు..!

**-'ఆయుర్' ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులతో ర్యాలీ - తెలుగుతల్లి విగ్రహానికి కుంభాభిషేకం, ఘన నివాళి**



గోపూజ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ కరిబసవరాజేంద్రస్వామి



కోలాటం ఆడుతున్న చిన్నారులు



పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న కరణం శ్రీనివాసరావు

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగ వేడుకలు బుధవారం ఉరవకొండ పట్టణంలో తెలుగుదనం ఉట్టిపడేలా జరిగాయి. భారతదేశ సంస్క ృతి, సాంప్రదాయాలను కాపాడటానికిగాను నడం బిగించిన ఆయుర్ (ఆధ్యాత్మిక యోగ ధార్మిక సేవా సంస్థల సమాఖ్య) ఆధ్వర్యంలో సాయంత్రం స్థానిక గవి మఠంలో తొలుత మఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి సమక్షంలో గోపూజ నిర్వహించిన అనంతరం అక్కడి నుండి మగవారు పంచెకట్టుతో, ఆడవారు చీరలు, యువతులు, చిన్నారులు లంగా ఓనీలోనూ సన్నాయి మేళాల నడుమ కోలాటం, నృత్యాలు చేస్తూ పట్టణంలో క్లాక్‌టవర్ వరకు ర్యాలీ నిర్వహించారు. క్లాక్‌టవర్ సర్కిల్‌లోగల తెలుగుతల్లి విగ్రహానికి కుంభాభిషేకం నిర్వహించి రాష్ట్ర గీతం ఆలపించారు. అనంతరం శ్రీ భక్త మార్కొండేయస్వామి ఆలయం మీదుగా శ్రీ షిరిడిసాయి ఆలయం చేరుకున్నారు. అక్కడ గీతా ప్రచారక్ సమితిచే ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాబాల కరణం శ్రీనివాసరావు పంచాంగ శ్రవణం అనంతరం ఉగాది పండుగ విశిష్టతను తెలి యజేసే పెద్దల ప్రసంగాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శన జరుగగా అందరినీ ఆకట్టు కుంది. అనంతరం ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరుగగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి పురస్కా రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయుర్ ప్రతినిధులు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో కనుమరుగవుతున్న తెలుగు సంప్ర దాయాలను విస్తృ తంగా ప్రచారం చేయాలన్న తలంపుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగి ందని తెలిపారు. షడ్రుచుల సమ్మిళితమైన ఉగాది పచ్చడి తినడం ద్వారా వాతావరణ మార్పు లతో వచ్చే రోగాల బారిన పడకుండా తమనుతా ము రక్షించుకో వచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో గీతాప్రచారక్ దివాకర్, ఆయుర్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకట్ గురూజీ, నిస్వా ర్థ ప్రతినిధులు ఎ.రాజేష్, శ్రీనివాసులు, మల్లేష్, చంద్రమోహన్, శ్రీవాణి, సునీతకుమారి, చందా రాము, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి నిలయంలో ఘనంగా ఉగాది వేడుకలు

**- అలరించిన సంగీత గాన కచేరి**











**పుట్టపర్తిటౌన్, మార్చి 22, ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో శుభకృత్ నామ తెలుగునూతన సంవత్సరాది ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతి నిలయంలో గల సాయికుల్వంత్ సభామండపాన్ని సర్వాంగ సుందరంగా, తెలుగుదనం ఉట్టిపడేలా ముస్తాబు చేశారు. ఉదయం 08:00 గంటలకు వేద పఠనంతో ఈ వేడుకలు ప్రారంభం కాగా, 08:30 గంటలకు వెంకట సుబ్రమణ్య శాస్త్రి చే పంచాగ శ్రవణం నిర్వహించారు. అనంతరం తెరలపై సత్యసాయి బాబా దివ్యోపన్యాసాన్ని ప్రదర్శించారు. అనంతరం సాయంత్రం ప్రముఖ సినీ నేపథ్య గాయని రమ్య బెహర నిర్వహించిన సంగీత గాన కచేరి భక్తులను అమితంగా అలరించింది. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని సత్యసాయి బాబా మహాసమాధిని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. దేశ విదేశీ భక్తులతో ప్రశాంతి నిలయం కిటకిటలాడింది.

# వేలమంది మహిళలకు ఆర్థిక స్వావలంబన..



గ్రామీణ ప్రాంతాల్లో తనలాంటి మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించాలనుకున్నారామె. ఆ ప్రయత్నంలో మావోయిస్టుల నుంచి వచ్చిన బెదిరింపులనూ లెక్కచేయలేదు. ఈమె అందించిన చేయూతతో వేలమంది మహిళలు ఆర్థిక స్వావలంబన పొందారు. పల్లె గొంతుక అక్లిటుడు స్ఫూర్తి తెలుసుకుందాం.

చదువుకోవాలనే ఆసక్తి ఉన్నా అక్లీని చదివించే ఆర్థిక స్తోమత ఆమె తల్లిదండ్రులకు లేదు. ఝార్ఖండ్‌లోని ఈస్ట్ సింగభమ్ జిల్లాలో మావోయిస్టుల ప్రాంతంగా పేరుపొందిన గుడబంధా గ్రామానికి చెందిన కుటుంబంలో పుట్టారీమె. ఆరో తరగతి వరకు చదివాక ముసాబానితో వివాహమైంది. తీరా అత్తింటిలో ఆమెకు ఆదరణ దొరకలేదు. నిత్యం భర్త నుంచి వేధింపులను తట్టుకోలేకపోయారామె. ఆ వేదన భరించలేక, పుట్టింటికి చేరుకున్నారు.

**బెదిరింపులు...** 2012లో గుడబంధా గ్రామానికి ఠాగూరు సొసైటీ వచ్చింది. మహిళాసాధికారత కోసం కృషి చేసే దిశగా ఈ సొసైటీ స్థానిక మహిళలందరితో స్వయం సహాయక బృందాలను రూపొందించింది. ఆ సమయంలో మహిళలకు తన వంతు సేవలందించాలనుకున్నారు అక్లీ. ' ఆ సొసైటీ ద్వారా మహిళలకు చేయూతనివ్వాలనుకున్నా. వీరికందరికీ వ్యవసాయాన్ని ఉపాధిగా మార్చాలనిపించింది. అయితే స్థానికంగా నీటి ఎద్దడి అడ్డంకిగా ఉండడటంతో ఈ సమస్యకు పరిష్కారాన్ని అందించే ప్రయత్నాలు చేశా. అప్పుడే టాటాస్టీల్ ఫౌండేషన్, సిఐఎన్ఐ వంటి సంస్థలు ముందుకొచ్చి నిధులు అందించాయి. చెరువులు తవ్వించడానికి నిధులు సమకూరడంతో 2013లో 'ఏక్తా మహిళా సమితి' ట్రస్టు ప్రారంభించాం. మహిళలందరినీ ఇందులో భాగస్వాములను చేసి, చెరువుల తవ్వకాన్ని మొదలుపెట్టాం. అప్పుడే మావోయిస్టుల నుంచి బెదిరింపులొచ్చాయి. మహిళలతో వ్యవసాయం చేయించొద్దని, ఆ పనులు ఆపకపోతే చంపేస్తామని ఊరంతా పోస్టర్లు అంటించారు. అంతేకాదు, స్థానికులు మహిళలు వ్యవసాయం చేయడంపై తీవ్ర వ్యతిరేకత ప్రదర్శించారు. దీన్ని ఛాలెంజ్‌గా తీసుకొన్నా. మహిళల్లో అవగాహన కలిగించా. చెరువుల తవ్వకం నుంచి వ్యవసాయం వరకు ప్రతి మహిళ ముందుకొచ్చేలా ప్రోత్సాహాన్ని అందించా. అందరం కలిసి 100 చెరువులు తవ్వాం. మట్టి, చెత్తతో పూడిపోయిన 1.159 చెరువులను పునరుద్ధరించాం. దాంతో వ్యవసాయానికి మార్గం సుగమమైంది. ఆ తర్వాత రెండువేలమందికిపైగా స్థానిక గ్రామీణ మహిళలు రైతులుగా మారారు. వ్యవసాయాన్ని జీవనోపాధిగా మార్చుకుని నెలకు తలా రూ.25వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు' అంటున్నారీమె.

**పురస్కారాలెన్నో...** వ్యసాయంతోపాటు చేపలు, బాతుల పెంపకంపై మహిళలకు శిక్షణ అందేలా చేశారు. అక్లీ. 1,152 మంది వీటిద్వారా ఉపాధిని పొందుతున్నారు. మావోయిస్టుల బెదిరింపులకు లొంగకుండా మహిళాసాధికారతే లక్ష్యంగా ముందడుగు వేశానంటారీమె. ఈమె అందించిన చేయూతతో ఇప్పుడిక్కడ 120 గ్రామాల మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారు. వీరంతా వ్యవసాయంలో భాగంగా పండ్లు, కూరగాయలూ పండిస్తున్నారు. అక్లీ సేవలకుగాను సోషల్, విమెన్ ఆంత్రప్రెన్యూరల్ ఫార్మర్ అవార్డులు, వాటర్ ఛాంపియన్ అవార్డు సహా నాబార్డు నుంచీ పురస్కారాలెన్నో వరించాయి.❑

# మేకప్ కిట్.. పొందికగా !



చాలామంది మేకప్ వేసుకోవడంపై పెట్టిన శ్రద్ధ.. మేకప్ కిట్‌ని నీట్‌గా సర్దుకోవడంపై పెట్టరు. సమయం లేదనో, రోజూ ఏం సర్దుతామన్న బద్ధకంతోనో.. వాటిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో అలాగే పడేస్తుంటారు. దీంతో కిట్ చింద రవందరగా కనిపించడం తోపాటు ఆయా మేకప్ వస్తువులు సమయానికి దొరకవు. పైగా కిట్ శుభ్రంగా లేకపోతే దాని ప్రభావం చర్మ ఆరోగ్యంపై పడుతుంది. ఇలా జరగకూడదంటే. మేకప్ కిట్/మేకప్ సామగ్రిని భద్రపరచుకునే ర్యాక్‌ను పొందికగా సర్దుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. మరి, అదెలాగో తెలుసుకుందాం రండి.

- చలామంది మేకప్ సామగ్రిని డ్రస్సింగ్ టేబుల్ ర్యాక్‌లో లేదంటే ఓ ప్లాస్టిక్ పౌచ్‌లో అలా పడేస్తుంటారు. దీనివల్ల ర్యాక్ చిందరవందరగా కనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండాలంటే అదే ర్యాక్‌లో ఓ అక్రిలిక్ మేకప్ డ్రాయర్ ఆర్గనూజర్‌ను ఏర్పాటు చేసుకోండి. అందులో బ్రష్‌లు, పౌడర్లు, క్రీమ్‌లు, ఐబ్రో పెన్సిల్స్-లిప్‌స్టిక్.. వంటివి వేటికవే విడివిడిగా అమర్చుకుంటే ర్యాక్ నీట్‌గా కనిపిస్తుంది.
- చాలావరకు మేకప్ వస్తువుల గడువు తేదీ ఏడాదిపాటు ఉంటుంది. మరికొన్ని మూడు నాలుగు నెలల్లో ఎక్స్‌పైరీ అయిపోతాయి. ఇలా గడువు తేదీ ముగిసిన వస్తువుల్ని బయట పడేయకుండా.. కొత్తగా తెచ్చిన వస్తువుల్నీ ఇదే కిట్‌లో కలిపేస్తుంటారు చాలామంది. దీనివల్ల కిట్‌లో సామగ్రి పెరిగిపోయి చిందరవందరగా కనిపిస్తుంది. కాబట్టి కొత్తవి కొనగానే మిగిలిపోయిన మేకప్ వస్తువుల్ని కిట్‌లో నుంచి తొలగించడం మంచిది.
- కొంతమంది హడావిడిలో మేకప్ వస్తువుల్ని వాడుకున్నాక వాటిపై మూత పెట్టకుండానే ర్యాక్‌లో పడేస్తుంటారు. దీనివల్ల వాటి అవశేషాలు ఇతర సామగ్రికి అంటుకొని ర్యాక్ అంతా చిందరవందరగా కనిపిస్తుంది. పైగా ఆయా వస్తువులు ఇలా బయటికి ఎక్స్‌పోజ్ అవడం వల్ల వాతావరణంలోని తేమ వాటిపైకి చేరి బ్యాక్టీరియా, ఇతర క్రిములూ వృద్ధి చెందే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ప్రతి మేకప్ వస్తువుపై ఎప్పుడూ మూత పెట్టే ఉంచడం మంచిది.
- మేకప్ బ్రష్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం వల్ల కూడా కిట్ చిందరవందరగా, అపరిశుభ్రంగా మారిపోతుంది. వాటికి అంటుకున్న అవశేషాలే ఇందుకు కారణం. పైగా దీనివల్ల చర్మ ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కాబట్టి వారానికోసారి లేదంటే పదిహేను రోజులకోసారి ఆయా బ్రష్‌లను శుభ్రం చేసుకోవడం తప్పనిసరి.
- కంటి మూలలు, ముక్కు దగ్గర.. ఇలాంటి ప్రదేశాల్లో మేకప్ పరచుకునేలా చేయడానికి ఇయర్ బడ్స్ వాడడం సహజమే. కొంతమంది ఉపయోగించిన బడ్స్ కూడా కిట్‌లోనే పడేస్తుంటారు. నిజానికి ఒకసారి ఉపయోగించింది మళ్లీ వాడకపోవడం మంచిది. తద్వారా కిట్ కూడా చిందరవందరగా మారకుండా ఉంటుంది.
- అన్ని మేకప్ వస్తువుల్ని రోజూ ఉపయోగించచ్చు. ఉపయోగించకపోవచ్చు. కానీ రోజు మేకప్ వేసుకునే వారు మాయిశ్చరైజర్, కన్సీలర్, లిప్‌స్టిక్, ఐలైనర్, ఇలాంటి ప్రాథమిక వస్తువుల్ని మాత్రం వాడుతుంటారు. కాబట్టి ఇలాంటి వస్తువుల్ని కిట్‌లో ముందు వరుసలో అమర్చుకోవాలి. వెనకవైపు ఎక్కువగా వాడనివి. సర్దుకుంటే ర్యాక్ నీట్‌గా ఉంటుంది.
- మేకప్ అంటే స్కిన్ కేరే కాదు. హెయిర్ కేర్‌కు సంబంధించిన ఉత్పత్తులు, టూల్స్ కూడా ఉంటాయి. వాటిని చర్మ సంబంధిత ఉత్పత్తులతో పాటుగా కాకుండా.. విడిగా అమర్చుకోవడం మంచిది. ఒకే కిట్‌లో పెట్టుకోవాలనుకుంటే.. రెండింటి మధ్య పార్టిషన్ ఉండేలా డ్రాయర్ ఆర్గనైజర్‌ను ఏర్పాటుచేసుకుంటే చూడ్డానికి నీట్‌గా ఉంటుంది. వాడుకోవడానికి వీలుగానూ ఉంటుంది. ❑






# అందమైన తావీజ్ స్టైలు

నేటితరం అభిరుచుల్ని ఆకళింపు చేసుకోవడం మాటేం కాదు. దుస్తులైనా, నగలైనా వైవిధ్యంగా కనిపించాలనుకునే వీరిని ఆకట్టుకోవడానికి డిజైనర్లు ఎప్పటికప్పుడు ప్రయోగాలెన్నో చేస్తుంటారు. అలా ఇప్పుడు యువత మనసు దోచుకుంటున్నాయి తావీజ్ పెండెంట్ డిజైన్లు. వినడానికి కాస్త ఆశ్చర్యంగానే ఉన్నా.. బంగారం, కుందన్లూ, నవరత్నాలూ పొదిగిన ఇవి గొలుసుల్లో, హారాల్లో, నల్లపూసల్లో అందంగా అమరిపోతున్నాయి. ఓసారి మీరూ చూసేయండి.










# అందంలో ఐ క్రీమ్



అందంలో కల్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుంటుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగకపోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ❑

## చెలి చిట్కా

బఠాణీన్ని ఉడికించేటపుడు చిటికెడు వంట సోడా కలిపితే నీరు పొంగదు. అవీ త్వరగా ఉడుకుతాయి. ❑

# సోంప్ షర్బత్



వేసవి తాపం నుంచి ఉప శమనం పొందేందుకు మజ్జిగ, నిమ్మరసం తాగుతాం. ఒకంటికి చల్లదనన్ని అందించే సోంప్ షెర్బత్ మలినాలను కూడా తొలగిస్తుంది. ఈ స్పెషల్ షెర్బత్ తయారీని న్యూట్రిషనిస్ట్ మున్మున్ గనేరివాల్ వివరిస్తున్నారిలా..

**కావలసినవి:** సోంప్ గింజలు - పావు కప్పు, నల్లని ఎండుద్రాక్ష-టేబుల్ స్పూన్, వైట్‌రాక్ షుగర్-రెండు టేబుల్ స్పూన్లు. నీళ్ల - రెండు కప్పులు (కావాలనుకుంటే నిమ్మరసం- టేబుల్‌స్పూన్).

**తయారీ విధానం :** ముందుగా సోంప్ గింజలు మెత్తని పొడిలా చేసుకోవాలి. సోంప్ పొడిని రెండు లేదా మూడు గంటలు నీటిలో నానబెట్టాలి. నల్లఎండుద్రాక్షను విడిగా నీటిలో రెండు గంటలు నానబెట్టాలి. ఇప్పుడు వైట్‌రాక్ షుగర్‌ను మిక్సీలో పొడి చేసుకోవాలి. సోంప్ పొడి బాగా నానిన తరువాత నీటిని ఒక పాత్రలోకి వడబోయాలి. నాన బెట్టిన నల్ల ఎండు ద్రాక్షను మిక్సీ పట్టి, సోంప్ నీళ్లున్న పాత్రలో వేయాలి. ఇప్పుడు చక్కెర పొడి వేసి బాగా కలిఇతే టస్టీసోంప్ షెర్బత్ రెడీ. చుక్క నిమ్మరసం కలిపి కూడా తాగొచ్చు. ❑

# మోసగానికి విడాకులిస్తే తప్పులేదు!



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



నేను ఒక పేదింటి అమ్మాయిని. ఒక మోసగాడిని ప్రేమించి పెళ్ళాడాను. ఇదివరకే పెళ్లయి, పిల్లలు కూడ ఉన్న అతను నమ్మించాడు. నావెంట తిరిగాడు. అడుగడుగునా సేవలు చేస్తూ ప్రేమను నటించాడు. ప్రతి ప్రేమ పవిత్రమని నమ్మాను. నా కంటే పదేళ్ళ వయస్సు ఎక్కువ అయినా ప్రేమ ముందు తలవంచాను. తాలికట్టించుకుని కాపురానికి వెళ్లాను. ఏడాది తరువాత అతని అసలు రూపం బయటపడింది. నన్ను కేవలం అతని వృద్ధతల్లిదండ్రుల సేవ చేసేందుకే పెళ్ళాడారని అర్థం అయింది. తన భార్య పిల్లలను బాగా చూసుకుంటున్నాడు. నన్ను ఒక కట్టు బానిసగా మార్చారు. ఇప్పుడు ఆ మోసగాన్ని వదిలించుకోవాలా? తాళికి విలువ ఇచ్చి వివాహబంధాన్ని కొనసాగించాలా? అన్నది తేల్చుకోవలేకపోతున్నాను. అయ్యిందేదో అయ్యింది సర్దుకుని సంసారం చేయమనేవారు కొందరు. జీవిత కాలం మోసగాడిని భరించవలసిన పనిలేదనే వారు మరికొందరు. ఒక జీవితానికి ఒకడే భర్త అంటూ సాంప్రదాయవాదులు హితవు చెపుతున్నారు. మగాడికి వర్తించని సూత్రం ఆడవారికి మాత్రం ఎందుకని ఆధునిక వాదులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మానసిక సంఘర్షణకు గురవుతున్నాను. మోసం చేసి పెళ్ళాడిన భర్తను వదిలేయాలా? క్షమించి, సర్దుకుని అతని కోసం జీవితాన్ని త్యాగం చేయాలా అన్న డోలాయమాన స్థితిలో ఉన్నాను. మాది ఒక పల్లెటూరు. మా అమ్మ, నాన్నలు కూలి నాలీ చేసి, పాలు పిడకలు అమ్మి జీవితం సాగిస్తున్నారు. నేను, మా తమ్ముడు ఇద్దరమే సంతానం. మా తమ్ముడు ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. నేను ప్రభుత్వ కళాశాలలో డిగ్రీపూర్తి చేశాను. మా తల్లిదండ్రులు పేదవారైనప్పటికి ఉన్నంతలో కష్టపడి మమ్ముల్ని ప్రభుత్వ బడులు కళాశాలల్లో చదివించారు. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పుతో, ప్రభుత్వ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నాము. నేను డిగ్రీ ఆఖరు సంవత్సరం చదువుతున్నప్పుడు ఒక వ్యక్తి పరిచయం అయ్యాడు. అతను బి.టెక్ చదివి ఒక ప్రైవేటు కంపెనీలో పని చేస్తున్నాడు. ఒక రోజు అనుకోకుండా సినిమా థియేటర్ వద్ద పరిచయం అయ్యాడు. నేను నా సేహితురాళ్లు కలిసి, ఇంటర్‌వెల్ సమయంలో కూల్‌డ్రింక్స్ తాగుతున్న సమయంలో అతని పర్సు జారి కిందపడిపోయింది. అతను చూడకుండా వెళ్లి పోవడం గమనించిన నేను పర్సుతీసి, ఆయనను పిలిచి చేతికి అందించాను. ఆయన కృతజ్ఞతలు చెప్పి, నన్ను పొగిడి ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. అలా జరిగిన పరిచయం ప్రేమగా మారిపెళ్ళికి దారి తీసింది. ఆయన నా కంటే పదేళ్ళు పెద్దవాడు అయినా చదువు ఉద్యోగం ఉంది, పైగా ప్రేమించాడు. ఇవన్నీ చెప్పి మా అమ్మనాన్నను ఒప్పించాను. నా కోసం అప్పుడప్పుడు కొనిపెట్టిన పదితులాల బంగారునగలు, ఉన్న ఇంటిస్థలం అమ్మగా వచ్చిన పదిలక్షల రూపాయలు ఇచ్చి నిరాడంబరంగా పెళ్ళి చేశారు. ఆయన పెళ్లయిన తరువాత నన్ను తీసుకెళ్ళి తన తల్లిదండ్రులతోపాటు పల్లెలో పెట్టారు. వారుకూడ మధ్యతరగతి వారు కావడంతో నేను సులభంగా కలిసిపోయాను. వారిలోనే మా తల్లిదండ్రులను చూసుకుంటుసేవలు చేస్తున్నాను. ఆయన పట్నంలో ఉద్యోగం చేస్తున్నందున, వారం వారం ఇక్కడికి వచ్చి ఒక రోజు ఉండి వెళ్తుంటారు. పెళ్లయి ఏడాది అయినా నేను గర్భందాల్చకపోవడంతో మా అమ్మకు అనుమానం వచ్చి ఆరాతీసింది. తీగలాగితే డొంకకదిలింది. ఆయనకు ఇదివరకే పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిసింది. ఆయన పిల్లలు పుట్టకుండా జాగ్రత్త పడుతున్నారని అర్థమయ్యింది. నిలదీస్తే కాకమ్మ కబుర్లు చెపుతున్నాడు. తన తల్లిదండ్రులకు సేవ చేసేందుకే పేదదాన్నయిన నన్ను పెళ్లి చేసుకున్నాడని అర్థం అయ్యింది. నన్ను మోసం చేసిరెండవపెళ్లి చేసుకున్న అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, విడాకులు పొందాలని భావిస్తున్నాను. అయితే పేదవారి కోపం పెదవికి చేటు అన్నట్టు కేసులు, కోర్టులు వద్దని, కర్మఫలం అనుకుని కాపురం చేయమంటున్నారు. నా మనసు మాత్రం విడాకులు తీసుకుందామన్న భావనతోనే ఉన్నాను. ఏది మంచిదో సలహా ఇవ్వగలరు.

**- ఒక సోదరి, కదిరి**

**అ**మ్మా మీ సమస్య అర్థం అయింది. భారతీయ సమాజంలో వివాహ బంధం అత్యంత పవిత్రమైనది. ప్రాణంకంటే శీలం ప్రధామని భావిస్తారు. ఇందులో ఎలాంటి సందేహానికి తావు లేదు. అయితే సామాజిక ధర్మాలు, చట్టాల పరిధిలో మోసం, అన్యాయం, అక్రమాలను ఎదిరించడంలో యే బంధమూ అడ్డురాకుండదని విజ్ఞలు చెపుతారు. సత్యహరిశ్చంద్రుడు వృత్తి ధర్మం కోసం స్వంతకొడుకుని శవదహనం కోసం భార్య తాళి అడిగాడు. అంటే ఇక్కడ అన్ని బంధాలకంటే ధర్మం, చట్టం ఉన్నతమైనవని అర్థం చేసుకోవాలి. కాబట్టి ప్రేమ నటించి మోసం చేసి పెళ్ళాడిన భర్తను క్షమించవలసిన అవసరం లేదని చట్టం చెపుతుంది. సమాజంలో ఉన్న కొన్ని సెంటిమెట్లు ధర్మంగా మారి భర్తను క్షమించమంటాయి. అయితే అన్నింటికంటే స్వధర్మం గొప్పదని విజ్ఞులు చెపుతారు. కాబట్టి మీరు భావిస్తున్నట్టు అతనిపై క్రిమినల్ కేసుపెట్టి, కోర్టు ద్వారా విడాకులు పొందడంలో తప్పులేదు. మీ జీవితం మీ ఇష్టం కాబట్టి నిర్ణయం మీదే. ఇవన్నీ జరగడానికి సంవత్సరాలు పడుతాయి. కాబట్టి మధ్యవర్తుల ద్వారా పరస్పర అంగీకారంతో విడాకులు పొందే అవకాశాలను పరిశీలించండి. చట్ట ప్రకారం మీ పెళ్ళి చెల్లదు. అయినా తీర్పు రావడానికి సంవత్సరాలు పడుతుంది. కాబట్టి యేది మంచిదో మీరే నిర్ణయించుకోండి. ❑

వ్యథ

# కనుమరుగైన బ్లాకుల తయారీ

ఆధ్యాత్మికం



సాయిబాబా తన సేవకు వేర్వేరు వ్యక్తులను వేర్వేరు విధాలుగా చేసుకోనిస్తాడు. వారు ఆ సేవలో నిష్ణాతులుగా ఉంటారు. ఉదాహరణకు దాసగణు తన హరికథా పటిమతో ఎందరెందరిలోనో ఆధ్యాత్మిక చింతనను రేకెత్తించి, సాయి బాబాను సజీవ యోగిగా మహారాష్ట్రులకు తెలిపాడు. హేమాడ్ పంత్ చేత మరో గురుచరిత్రను సాయి పరంగా వ్రాయించుకున్నాడు. ఈ ఇద్దరి సేవకుల పేర్లు సాయి భక్తులకు తెలుస్తాయి. కొన్ని సందర్భాలలో సేవ చేసే వ్యక్తి పేరు తెలియదు. పనికట్టుకు తెలుసుకుంటే తప్ప. అటువంటి కోవకే చెందిన వ్యక్తి డి.డి. నెరాయ్. సాయినాథ్ సంబంధిత కొన్ని చిత్రాలను నిశితంగా పతరిశీలిస్తే తప్ప డి.డి.నెరాయ్ పేరు తెలియదు. పుస్తకాలలో ముద్రించాలన్నా, ఫొటోలుగా రావాలన్నా మొదటగా బ్లాకు రూపంలో ఆ చిత్రం వచ్చి తీరాలి ఆ రోజుల్లో. ఆనాడు ఆయన బ్లాకు రూపంలో సాయి చిత్రాలను అనేకం వ్యాప్తి లోనికి తెచ్చారు. బ్లాకు తయారికి డి.డి. నెరాయ్ కంపెనీని పెట్టుకున్నాడు. ఆయన ద్వారా వ్యాప్తిలోకి వచ్చిన చిత్రాలు అనేకంగా ఉన్నాయి. ఉదాహరణగా: సాయి బాబా రాతి బండపై ఆశీనుడైన చిత్రానికి ఆయన బ్లాకు తయారు చేసాడు. ఆ ఫొటో మన మనోవీధులనుండి చెదరదు. అటువంటివి ఇంకా అనేకం ఉన్నాయి. ఆయన ఫిబ్రవరి 28, 1901లో జన్మించారు. ఆయన తన తండ్రి నుండి వృత్తిని చేపట్టారు. ఆ వృత్తి వారికి కులవృత్తి అయింది. అఖండమైన పేరు తెచ్చి పెట్టింది. డి.డి. నెరాయ్ బ్లాక్‌ల తయారీలో నిపుణతకు జర్మనీ వెళ్ళారు. హాంబర్గులో బంగారు పతకాన్ని పొందారు. ఆయన కేవలం షిరిడీ సాయి సంస్థానానికే సాయి బాబా చిత్రపు బ్లాక్ మేకర్ గా పని చేయ లేదు. ఇతర సాయి సంస్థలకు కూడా సాయి నాథుని బ్లాక్‌లు తయారు చేసి ఇచ్చారు. ఆయన అంతగా చదువుకోకపోయినా చేపట్టిన వృత్తియే తన సాధనంగా మలచుకున్న మహానీయుడు. ఫిబ్రవరి 28 రోజ 8ఉ ఆయన చిత్రాలను చూచి సాయి సేవలో ఎంతటి ప్రజ్ఞ పొందాడో మనం గ్రహిద్దాం. అటువంటి లలిత కళను మనకు కూడా ఇవ్వాలని, దానిని సాయి పరంగా వాడుకోనిమ్మని సాయిని ప్రార్థిద్దాం.!

**- యం.పి.సాయినాథ్**

# భక్తజన సందోహం నడుమ శ్రీచౌడేశ్వరిదేవి బ్రహ్మరథోత్సవం

## - జనసంద్రమైన చోళసముద్రం



శ్రీచౌడేశ్వరిదేవి బ్రహ్మ రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మార్చి 22 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తజన సందోహం నడుమ శ్రీచౌడేశ్వరిదేవి బ్రహ్మరథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. పలు సంవత్సరాలుగా ఉగాది పండుగ రోజున శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శ్రీశోభకృత్ నామ తెలుగు సంవత్సరం పర్వదినం సందర్భంగా ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర ్యంలో శ్రీచౌడేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవ మూర్తికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీచౌడేశ్వరిదేవికి, ఉత్సవమూర్తికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీచౌడేశ్వరిదేవి హోమాన్ని సునీల్‌శర్మ ఆధ్వర ్యంలో నిర్వహించారు. హోమకర్తగా ఎన్ఆర్ఐ కేశవమూర్తి పాల్గొన్నారు. అనంతరం రథ స ంప్రోక్షణ కార ్యక్రమాన్ని సునీల్‌శర్మ నిర్వహించారు. శ్రీచౌడేశ్వరిదేవి ఉత్సవమూర్తికి విశేషపూజలు నిర్వహించి అనంతరం అర్చకులు అమ్మవారి విగ్రహాన్ని ఉపవాసదీక్షతో మోసుకవచ్చి రథంపై అమ్మవారి విగ్రహాన్ని వుంచి బ్రహ్మరథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీచౌడేశ్వరిదేవి నామజపంతో భక్తులు బ్రహ్మరథాన్ని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం నుండి గ్రామంలో ఆంజనేయస్వామి వరకు కొనసాగింది. ఈ బ్రహ్మరథోత్సవలో ఎలాంటి అవా ంఛనీయ సంఘటనలు జరగకుండా ఎఎస్ఐ సర్ఫుద్దిన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ బ్రహ్మరథోత్సవం కార్యక్రమంలో ఎంపిపి వెంకటరత్నమ్మ, సర్పంచు నందిని, గ్రామపెద్దలు కన్వీనర్ నారాయణస్వామి, ప్రభాకర్‌రెడ్డి, గోపికృష్ణ, జయచంద్ర, గవిరెడ్డి, రంగనాయకులు, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, బిసలమానేపల్లి సర్పంచు నాగేంద్ర, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, శంకరప్ప, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, బోర్ల అంజనరెడ్డి, ప్రసాద్, చంద్ర, సింగిల్‌విండో అధ్యక్షులు రమేష్‌రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం శ్రీచౌడేశ్వరిదేవి ముత్యాలపల్లకి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



శ్రీచౌడేశ్వరి దేవిని అలంకరించిన దృశ్యం

# అంగరంగవైభవంగా శ్రీముత్యాలమ్మ ఊరేగింపు



ముత్యాలమ్మను ఊరేగిస్తున్న దృశ్యం

**లేపాక్షి, మార్చి 22 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో గ్రామదేవత గొంగటిపల్లి ముత్యాలమ్మ ఊరేగింపు భక్తజన సందోహం మధ్య అంగరంగవైభవంగా బుధవారం నిర్వహించారు. గొంగటిపల్లి ముత్యాలమ్మ పాత లేపాక్షి ఆడపడుచుగా ఖ్యాతి చెందింది. స ్వయాన దుర్గాదేవికి చెల్లెలుగా పేరుగాంచింది. ప్రతి ఏటా ఉగాది పండుగ పర్వదినాన గొంగటిపల్లి ముత్యాలమ్మ తన పుట్టింటికి వచ్చి ప్రతి ఏటా పూజలందుకుని వెళుతుంది. ఇందులో భాగంగానే శ్రీశోభకృత్‌నామ తెలుగు నూతన సంవత్సరం పురస్కరించుకుని తెలుగు ప్రజలు నిర్వహిస్తున్న ఉగాది రోజున మధ్యాహ్నం గ్రామదేవత గొంగటిపల్లి ముత్యాలమ్మ లేపాక్షికి చేరుకుంది. లేపాక్షి గ్రామ ప్రధాన ద్వారంలో ఆమెకు పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజవీధి గుండా ఆలయ రహదారిలో ప్రత్యేక పూజలు అందుకున ్న అనంతరం ముత్యాలమ్మ మాత దుర్గాదేవి ఆలయం చేరుకుంది. వీరభ ద్రాలయంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పడమటి ద్వారం గుండా కూరాకులపేట, బిసి కాలనీల్లో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ పాత లేపాక్షికి చేరుకుని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు ప్రతి ఇంటా పూజలు నిర్వహించారు. బుధవారం రాత్రి పాతలేపాక్షిలో గ్రామదేవత ముత్యాలమ్మకు సామూహిక పూజలు నిర్వహించారు.

# ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

**అగళి, మార్చి 22 ప్రభాతవార్త**

నూతన సంవత్సరాది ఉగాదిని పురస్కరించుకుని శోభకృత్‌నామ సంవత్సరం ఉగాది వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇంగ్లీషువారికి జనవరి 1 నూతన సంవత్సరం అయితే తెలుగు ప్రజలకు ఉగాది పర్వదినం నూతన సంవత్సరం. కావున వేకువనే ప్రజలు తలంటు స్నానం ఆచరించి, నూతన వస్త్రాలను ధరించి దేవాలయాలకు వెళ్లడం ఆనవాయితీ. ముందుగా రెండు రోజుల క్రితమే ఇళ్లను శుభ్ర పరిచి ఉగాది రోజున మామిడి ఆకులతో తోరణాలు కడతారు. ఇంటి ముందు కళ్యాపి జల్లి ముగ్గులు వేస్తారు. పిండి వంటకాలను చేసి భుజిస్తారు. తర్వాతి రోజున పాడ్యమిని కూడా నిర్వహిస్తారు. కొత్త సంవత్సరంలోకి అడుగెడుతున్నందున అంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా పండుగ జరుపుకుంటారు. సాయంత్రం పెద్దల కాళ్లకు నమస్కారాలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అదే విధ:గా గ్రామంలో ఏరి రంగప్ప స్వామిక, ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అదే విధంగా దేవర హట్టి గ్రామంలో ఉగాది వేడుకలను నిర్వహించారు. ఉగాది అంటేనే ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక రాష్ట్రంలో కూడా ప్రత్యేకంగా వేడుకలు నిర్వహించడం, ఆనవాయితీ. ఉగాదిలో ముఖ్యంగా ఉగాది పచ్చడి ప్రత్యేకం. షడ్రుచులు తీపి, వగరు, పులుపు, కారం, చేదు ఇలా.. షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడిని తినడం ఆనవాయితీ. తినడమే కాకుండా పక్కిళ్ల వారికి కూడా ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తారు. పంచాంగ శ్రావణం, బ్రాహ్మణ వీధుల్లో నిర్వహిస్తారు. మొత్తానికిఉగాది ఉశస్సులు ప్రజలకు మంచి జరగాలని ఉగాది రోజున కోరుకుంటారు. షడ్రుచుల అర్థం జీవితంలో కష్ట సుఖాలు, ఎత్తుపల్లాలు మజీవితంలో ఉంటాయని దీనికి నిదర్శనం.

# నూతన సంవత్సరంలోనైనా ఇసుకకు అనుమతి ఇవ్వండి

**అగళి, మార్చి 22 ప్రభాతవార్త**

గత నాలుగేళ్లుగా ఇసుక కోసం ఇక్కట్లు పడ్డామని, ఈ నూతన సంవత్సరం ఉగాది నుంచైనా ఇసుకకు ఇండెంట్లు వేసి అనుమతులు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంతకంటే ముందు ఇసుక రీచ్‌లను గుర్తించాలని కోరుతున్నారు. రీచ్‌లే లేకుంటే ఇండెంట్లు ఎక్కడ ఇస్తారు.. కావున సంబంధిత ఉన్నతాధికారులు మైన్స్ అండ్ జియాలజీ వారు చొరవ తీసుకుని రీచ్‌లను గుర్తించి తర్వాత ఇళ్ల నిర్మాణానికి, మరుగుదొడ్ల నిర్మాణానికి, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు కూడా ఇండెంట్ల ద్వారానే ఇసుక ఇస్తే.. అన్ని వర్గాలకు అనుకూలంగా ఉంటుంది. ఇండెంట్లు లేకుండా, ఇసుక అనుమతి ఇస్తే సువర్ణముఖి ఖాళీ చేస్తారు. సువర్ణముఖి ఖాళీ అయితే బోర్లు బావులు ఎండి తాగు, సాగునీటికి ఇబ్బందిపడుతారు. గత 30 ఏళ్లుగా వేలాది బోర్లు, బావులు, నీళ్ల లేక భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోయాయి. వేలాది పచ్చని కొబ్బరి, వక్కతోటలు ఎండాయి. మూడు దశాబ్దాల అనంతరం అగళి మండలంలోని చెరువుల, వర్షపు నీటితో నిండాయి. ఇప్పుడు సంవృద్ధిగా సువర్ణముఖి నదిలో ఇసుక ఉంది. స్వార్థపరుల కన్నులు పడితే అది ఖాళీ అవుతుంది. కావున రీచ్‌లను గుర్తించి త్రిసభ్య కమిటీ అనుమతి మేరకు తహశ్చీల్దారు, ఎంపిడిఓ, ఎస్ఐ మండల కమిటీని ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో ఇండెంట్లు ఇస్తే అన్ని వర్గాల వారికి భాగుంటుంది. సువర్ణముఖి నదిలో ఇసుక ఖాళీ అయితే మళ్లీ భూ గర్భ జలాలు అడుగంటి తాగు, సాగునీటికి రైతులు, ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది కావున వీటన్నింటినీ గుర్తెరిగి ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి, ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఇసుకను ఇస్తే సరిపోతుందని మండల ప్రజల అభిప్రాయం.

# వైభవంగా ఉగాది పండుగ వేడుకలు

**అమరాపురం, మార్చి 22 ప్రభాతవార్త**



ఆలుదపల్లిలో శనేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

మండల వ్యాప్తంగా శుభ కృత్ నామ సంవత్స వేడుకలను ప్రతి గ్రామంలో బుధవారం ఉగాది పండుగ వేడుకలను ప్రజలు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో ఉపాధి రీత్యాల ఇతర ప్రాంతాలకు వెళ్లిన యువకులు తమ స్వగ్రామాలకు చేరుకుని ఉగాది పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రధాన దేవాలయాలైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వరస్వామి, అమరాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం, కరిబసవేశ్వరస్వామి దేవాలయం తమ్మిడేపల్లి ఆంజనేయస్వామి దేవాలయం హాలుకూరు గ్రామంలోని దొడగట్టమ్మ, కరియమ్మ దేవాలయాలతోపాటు బసవన్నపల్లి శనేశ్వరస్వామి, ఆలుదపల్లి శనేశ్వరస్వామి దేవాలయాల్లో ఉగాది పండుగ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.

# అర్థాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల భవనాలు

## - పూర్తి అయ్యేది ఎన్నడో..



అర్థాంతరంగా ఆగిపోయిన పాఠశాల భవనాలు

**గుడిబండ, మార్చి 22 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో చాలా వెనుకబడిన ప్రాంతం గుడిబండ మండలానికి గత తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్సీగా గుండుమల తిప్పేస్వామి, గుడిబండ జడ్పిటిసిగా ఉన్న శ్రీనివాస్ మూర్తి పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా గుడిబండ మండలంలో గురుకుల పాఠశాల భవనాలు దాదాపు 60 శాతం పనులు పూర్తి చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఓడిపోవడం వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడంలో ప్రస్తుత ప్రభుత్వం చొరవ చూపడం లేదు. ఈ సందర్భంగా భవనాల కొరతతో ఐదు నుంచి 10వ తరగతి వరకు మడకశిర పట్టణంలో విద్యను బోధిస్తున్నారు. ఇంటర్ కాలేజీ మాత్రం గుడిబండలో ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో అర్థాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వెంటనే జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేయాలి

**గుడిబండ, మార్చి 22 ప్రభాతవార్త**



డా.శ్రీనివాస్‌మూర్తి

విద్యకు పెద్ద పీట వేస్తామని గొప్పలు చెబుతున్న వైకాపా ప్రభుత్వం అర్థాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాల భవనాలను నిర్మించడంలో పూర్తిగా విఫలమైంది. మడకశిర నియోజకవర్గంలో మూడు గురుకుల పాఠశాలను మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేసి పేద మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు చొరవ తీసుకోవాలన్నారు.

# వైభవంగా చెరువుకట్ట సుంకులమ్మ దేవి ఉత్సవం

## -ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



శ్రీ సుంకులమ్మ అమ్మవారి ఉత్సవం దృశ్యం

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక జైనబ్బీదర్గా సమీపంలో వున్న చెరువుకట్టపై వెలసిన శ్రీ సుంకులమ్మదేవి ఉత్సవం శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం చైత్య శుద్ధ పాడ్యమి బుధవారం రాత్రి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వైభవంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దులబండిలో కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. గ్రామ దేవతగా పిలువబడే అమ్మవారి ఉత్సవానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో హాజరు కావడం విశేషంగా చెప్పాలి.

# శిల్పారామంలో ఉగాది సంబరాలు



పుట్టపర్తి శిల్పారంలో పంచాంగ శ్రవణం చేస్తున్న నాగరాజ శర్మ బృందం

**పుట్టపర్తి,మార్చి 22, ప్రభాతవార్త**



నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి శిల్పారామంలో ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా వేడుకలు జరిగాయి. బుదవారం నాడు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు శిల్పారామం జన సంద్రమైన పండుగ శోభతో అలరారింది. వేద పండితులు నాగ రాజ శర్మ చేసి శోభకృత్ నామ సంవత్సరం విశేషాల గురించి ప్రజలకు వివరించారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభింభించేలా నృత్యప్రదర్శనలతో చిన్నారులు విశేషంగా ఆకట్టుకున్నారు. పలువురు నాయకులు, ప్రముఖ స్త్రీ పురుషులు తెలుగుకళ ఉట్టి పడేలా సాంప్రదాయ వస్త్రధారణతో వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీసాయి విద్యానికేతన్ నిర్వహకురాలు సాయిగీత సహాయ సహకారాలతో శిల్పారంలో ఉగాది వేడుకలు నిర్వహించడం జరిగిందని ఎవో రమేష్ రెడ్డి తెలియజేశారు. అందుకు సాయిగీతకు శిల్పారామం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

అదే విధంగా లవ్ ఇన్ ఫుడ్ కోర్ట్ నిర్వాహకులు సత్యదేవ్ ఫంక్షన్‌హాల్ నిర్వాహకులు సహకారం అందించినట్లు ఆయన తెలియజేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్‌లు తిప్పన్న, శ్రీలక్ష్మీనారాయణ రెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, సాయిగీత, వైసిపి కన్వీనర్‌రంగారెడ్డి, వైసిపి నాయకులు మిద్ది గోపాల్ రెడ్డి, కవిత రెడ్డి వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# స్వామిపాదాలను తాకిన సూర్యకిరణాలు

**గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త**



స్వామిపాదాలను సూర్యకిరణాలు తాకిన దృశ్యం

పట్టణంలోని చారిత్రక నేపథ్యం కలిగిన శ్రీలక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో బుధవారం ఉదయం అరుదైన దృశ్యం చోటు చేసుకుంది. ఉషోదయం కాగానే సూర్యకిరణాలు నేరుగా శ్రీలక్ష్మీనరసింహస్వామి పాదాలను తాకాయి. ఈ దృశ్యాన్ని మంద లాది మంది భక్తులు దర్శించుకుని తన్మయత్వం చెందారు. ప్రతి ఏటా ఈ రీతిన స్వామివారి పాదాలను సూర్యకిరణాలు తాకడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఇది స్వామివారి మహిమగా భక్తుల విశ్వాసం.

# 141 క్వింటాళ్ల స్టోర్ బియ్యం పట్టివేత

## -ఐచర్ వాహనం సీజ్

**గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త**



బియ్యం లారీని సీజ్ చేసిన దృశ్యం

63వ జాతీయ రహదారిపై మార్నెపల్లి సమీపంలో అక్రమంగా కర్నాటక రాష్ట్రానికి తరలిస్తున్న 141 క్వింటాళ్ల ప్రజాపంపిణీ బియ్యంతో పాటు ఐచర్ వాహనాన్ని బుధవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారలు సీజ్ చేశారు. వివరాలు ఇలా వున్నాయి. జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు డిఎస్‌పి వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ శేషగిరి, ఎఇఇ కళ్లాయిరెడ్డి, సిఎస్‌డిటి కంబక్కల బృందం అందిన సమాచారం మేరకు అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి సోమందేపల్లి మండలం వెలగమకూర గ్రామానికి చెందిన నీరగంటి రాజును అదుపులోకి తీసుకున్నారు. గుత్తి మండల పరిసర ప్రాంతాల్లో ప్రజల నుండి స్టోర్ బియ్యాన్ని సేకరించి కర్నాటక రాష్ట్రం బంగారుపేటకు తరలిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ కేసులో డ్రైవర్‌తో పాటు పుట్టపర్తికి చెందిన హరి, పెద్దొడ్డికి చెందిన చిరంజీవిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు వాహనంతో పాటు నిందితున్ని స్థానిక పోలీసులకు అప్పగించారు.

# ప్రహరీగోడ పునర్నిర్మాణం



ప్రహరీగోడను నిర్మిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో ముస్లింలు పవిత్రంగా భావిస్తూ నమాజ్ చేసే ఈద్గామైదానం ప్రహరీగోడను బుధవారం చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా దంపతులు సొంత ఖర్చుతో పునర్నిర్మాణం పనులు చేపట్టారు. ముస్లింలు ప్రతి ఏటా రంజాన్, బక్రీద్ పండుగలకు ఇక్కడ సామూహికంగా ప్రార్థనలు నిర్వహిస్తుంటారు. ప్రహరీ ధ్వంసం కావడంతో ఆకతాయిలు లోనికి చొరబడి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీంతో స్పందించిన చైర్‌పర్సన్ దంపతులు ప్రహరీగోడ నిర్మాణం చేపట్టారు. దీంతో ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు.

# గుత్తిలో ఘనంగా ఉగాది వేడుకలు

**గుత్తి, మార్చి 22 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో బుధవారం తెలుగుసాంప్రదాయ పర్వదినమైన ఉగాది పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రీశోభకృత్‌నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని శ్రీకాల్వగడ్డ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీషిరిడిసాయిబాబా దేవాలయం, శ్రీగౌతమేశ్వరాలయంతో పాటు పలు ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా వేదపండితుల ఆధ్వర్యంలో పంచాంగశ్రవణం గావించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు గావించారు.

# ఘనంగా ఉగాది సంబరాలు



పేదలకు నూతన దుస్తులు పంపిణీ

పత్యేక అలంకరణలో మురడి ఆంజనేయస్వామి, ఉగాదికి పచ్చడికి వస్తువులు సిద్ధం

**డి.హిరేహాళ్ మార్చి 22 ప్రభాతవార్త**

తెలుగు ప్రజల సాంప్రదాయం, ఆచారాలు ఉట్టిపడే విదంగా శోభకృత నూతన సంవత్సర ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బుధవారం డి.హిరేహాళ్ మండలంలోని ప్రజలు ఉగాది సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఒకరి కొకరు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతు కులాసాగా గడిపారు. ఉగాది షడ్రుచులు తెలిపే పచ్చడి తింటు సవంత్సరమంతా శుభం జరగాలని మొక్కుకున్నారు. వారివారి కుల దేవతలకు వెళ్ళి పూజలు చేయించి కానుకలు, మొక్కుబడులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా ప్రసిద్ది చెందిన మురడి ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించారు. మండలంలోని గవిశిద్దేశ్వరస్వామి, కాదలూరులో కాశీవిశ్వనాథస్వామి, ఓబుళాపురం లక్ష్మమ్మదేవి తదితర ఆలయాల్లో భక్తులు సాంప్రాదాయ దుస్తులతో పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు పంచారు. మండల కేంద్రంలో తెదేపా నాయకుడు నాగవళ్ళి రాజు పలువురు నిరుపేదలుకు ఉగాది పర్వదినం సందర్భగా నూతన దుస్తులు పంపిణీ చేశారు. సాయంకాలం మండలంలోని ఆయా దేవాలయాల్లో కొత్త పండితులతో పంచాగం చదివించి ఈ సంవత్సరం పంటలు ఎలా పండుతాయి, వర్షాలు సక్రమంగా కురుస్తాయలేదా, ఎలాంటి పంటలు సాగుచేయాలి లాంటి విషయాలను రైతులకు తెలిపారు.

# రైతన్నకు అండ దండ అందించు స్వామి



లక్ష్మనారాయణస్వామి పూజల్లో కమిటీ సభ్యులు

**డి.హిరేహాళ్ మార్చి 22 ప్రభాతవార్త**

రైతన్నకు అండ దండ అందిచి సమయాను కూలంగా వర్షాలు కురిపించి అధిక దిగుబడులతో పంటలు పండించి వారి జీవితాల్లో కొత్త వెలుగు నింపి అన్నదాత భవష్యత్తుకు బంగారు బాటు వేయాలని దేవుణ్ణి ప్రార్థించారు. రాయదుర్గం పట్టణం లక్ష్మీబజారులో వెలసిన శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో బుధవారం శోభకృత ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆ ఆలయకమిటి గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, అధ్యక్షులు గెల్లి రామరాజు, ఉపాధ్యక్షులు బజాజ్ షోరూమ్ మధు, కార్యదర్శి సత్యం కంప్యూటర్స్ రాజశేఖర్, కోశాధికారి గెల్లి వాసు, సభ్యులు జి.నాగరాజు, మదన్‌మోహన్, గంగాధర ప్రత్యేక పూజలు చేయించి పంచాగం చదివించారు. పండితులు చదివి వినపిస్తున్న కొత్తసంవత్సరం పంచాంగ శ్రవణంను కమిటీ సభ్యులతో పాటు భక్తులు ఆలకిస్తు వివిధ రంగాల వారికి శోభకృత సంవత ంసరంలో ఎలా ఉంటుంది లాభ నష్టాల వివరాలు, వర్షం ఎలా ఉంటుంది పంటల పండు విదానం ఏఏ పంటలకు ప్రకృతి అనుకూలిస్తుంది అన్న అంశాలను పండితుడిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా గౌరవాధ్యక్షులు బండి మాట్లాడుతు సమయానికి వర్షాలు కురిసి సంతృప్తి కరంగా రైతుకు పంటలు పండి గిట్టుబాట ధర లభిస్తే అన్ని రంగాల వారు ఆనంద దాయకంగా జీవనం సాగిస్తారని తెలిపారు. ప్రకృతి సహకరించి అన్నదాత ఆనందంగా ఉంటే వ్యాపార రంగం తదితర రంగాల వారు సాఫీగా జీవనం సాగించే వాతావరణం నెలకొంటుందని ఈ లక్ష్మీనారాయణస్వామి తనను సేవించే భక్తులను ఆశీర్వదించి అందరిని చల్లగా చూడాలని కమిటీ సభ్యులతో పాటు ఆయన స్వామివారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు.

# ఘనంగా ఉగాది కొత్త సంవత్సరం పంచాంగం

**బొమ్మనహాళ్, మార్చి 22 ప్రభాతవార్త**



పంచాంగం పఠనం చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో, బుధవారం వేద పండితులు ఉగాది సందర్భంగా నూతన పంచాంగాన్ని భక్తులకు చదివి వినిపించినట్లు ఆలయ అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా అన్ని రాశుల వారికి ఈ సంవత్సరం అనుకూల పరిస్థితులు ఉన్నా.. ఎర్రధాన్యానికి బలం ఉన్నట్లు పండితులు తెలిపారు. రైతులు సైతం చిరు ధాన్యాలను పండిస్తే మంచి లాభాలు ఉంటాయని వారు సూచన ప్రాయంగా తెలిపారు. సెప్టెంబర్, ఆగస్టు మాసాల్లో కొన్ని అనారోగ్యాలు దాపురించ వచ్చని వర్షాలు సకాలంలో కురిసి మంచి పంటలు పడుతాయని వారు బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు పరమేశ్వర, ఈఓ కె.నరసింహారెడ్డి, అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు, గ్రామ పెద్దలు, ఆలయ పెద్దలు ఓబన్న, ఎంపిటిసి చిక్కన్న, మాజీ ధర్మకర్తలు శాంతయ్య, వన్నూరుస్వామి, వారితోపాటు గ్రామస్తులు జగన్, వసికేరప్ప, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# తల్లి కొడుకు మృతితో విషాదం



మృతి చెందిన తల్లి కుమారుడు

**డి.హిరేహాళ్ మార్చి 22 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండలం మల్లికేతి గ్రామంలో తల్లీ కుమారుడు మృతితో పండగ పూట గ్రామంలో విషాదం అలుముకుంది. డి.హిరేహాళ్ ఎస్.ఐ. రామకృష్ణారెడ్డి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. విద్యుధాఘాతంతో గత రెండు రోజుల క్రితం బి.గంగమ్మ(70), బి.బసవరాజు(40) తల్లి కొడుకు మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారని కుమార్తెను దేవగిరికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేయగా ఇద్దరి కుమారులకు ఇంకా వివాహం కాలేదని ఎస్.ఐ.చెప్పారు. వీరు గ్రామ సమీపంలోని వారి పొలంలోనే ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తుండేవారని ఘటన జరిగిన సమయంలో తల్లి కుమారుడు మాత్రమే ఉన్నారని మరో కుమారుడు శివారెడ్డి గ్రామంలో లేదని ఆయన తెలిపారు. ఫిర్యాదు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్.ఐ. తెలిపారు.

# శ్రీ దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఉరవకొండ, మార్చి 22 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీ దుర్గాభవాని ఆలయంలో శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం చైత్య శుద్ధ పాడ్యమి బుధవారం ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు అనీల్ ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి మూలవిరాట్‌కు అభిషేకాలు నిర్వహించి శోభాయమానంగా తీర్చిదిద్దగా పట్టణ గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు ఉగాది పచ్చడిని ప్రసాదంగా అందజేశారు.

04ATP22_04ATP22.qxd 22-03-2023 PM 10:26 Page 1



## ఈ నెల 23న సేవ్ జర్నలిజం డే కార్యక్రమం

అనంతపురం, మార్చి 22 ప్రభాతవార్త బ్యూరో

ఇండియన్ జర్నలిస్టు యూనియన్ పిలుపు మేరకు రాష్ట్ర నాయకత్వం ఆదేశాలతో అనంతపురంలో ఈ నెల 23న చేపడుతున్న సేవ్ జర్నలిజం కార్యక్ర మాన్ని విజయవంతం చేద్దామని ఏపియుడబ్ల్యూజె జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, పత్రికా రంగ అస్తిత్వాన్ని పరిరక్షించాలని, పాత్రికేయుల వృత్తి, వేతన భద్రతలను హక్కులను రక్షించాలని, పాత్రికేయులపై దాడులను అరికట్టాలని కోరుతూ మార్చ్ 23న దేశ వ్యాప్తంగా సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని చేపట్టాలని ఐజెయు పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే అన్నారు. స్వయంగా పాత్రికేయుడుగా పనిచేసి ఎన్నో రచనలు చేసిన అమరవీరుడు సర్దార్ భగత్‌సి ంగ్, ఆయన సహచరులు అమరులు రాజగురు, సుఖదేవ్ దేశమాత స్వేచ్ఛ కోసం ధైర్యంగా ఉరికంబాన్ని ముద్దాడి ఆత్మబలిదానం చేసిన మార్చి 23న వారి పోరాటస్ఫూర్తితో సేవ్ జర్నలిజం డే పాటించాలని ఐజెయు నిర్ణయిం చింది అని చెప్పారు. చెన్నై ప్లీనరీలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయాలని ఛండీఘర్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమా వేశం పునరుద్ఘాటించింది. నేడున్న పరిస్థితుల్లో ప్రజా స్వామ్య మనుగడకు జర్నలిజాన్ని, పాత్రికేయులను, పరిరక్షించుకోవాల్సి న అవసరం ఉందని ఐజెయు దృఢంగా భావిస్తోంది. ఈ అంశాన్ని పౌరసమాజం ముందుంచడానికి, వారి మద్దతు సమీకరించడానికి సేవ్ జర్నలిజం డే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. 23న అనంతపురం ప్రెస్ క్లబ్ నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ, అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన అనంతరం అక్కడే నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఉదయం 11 గంటలకి ప్రారంభమయ్యే కార్యక్రమంలో పాత్రికేయులు, మీడియా ప్రతినిధులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయానికి ఎస్పి కృషి


ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 22 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి బాధితులకి సత్వర న్యాయం అందిం చడంలో భాగంగా ఏదైనా కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో గాని, ప్రమా దవశాత్తు మరణించినా, సదరు కుటుంబానికి సత్వర ఆర్థిక సహాయం చే యాలనే ఉద్దేశ్యంతో వైఎస్ఆర్ బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకు న్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షేత్రస్థాయిలో మరణించిన వ్యక్తికి భీమా వర్తిస్తుందో లేదో తెలుసుకుని, బీమా వర్తించిన యెడల స్టేషన్ హౌస్ ఆఫీ సర్, మహిళా పోలీస్, గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ బాధితుని కు టుంబంతో మాట్లాడి, వైఎస్ఆర్ బీమా పోర్టల్‌లో నమోదు చేయించి, సకా లంలో పోలీస్‌స్టేషన్ నుంచి కావలసిన కేసు సంబంధించిన దర్యాప్తు కాపీలు గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా జిల్లా వైఎస్ఆర్ బీమా వారికి పంపి, తక్షణ ఉపశమనం కింద మొదట రూ. 10వేలు ఆర్థిక సాయం, పూర్తి బీమా నగదు రూ.4,90,000 వచ్చేలాచర్యలు తీసుకోవడమైంది. అందులో భాగంగా 2023 సంవత్సరంలో జనవరి నుంచి ఇప్పటి వరకు అనంతపురం జిల్లాలో 29 కేసులు వైఎస్ఆర్ భీమా క్రిం ద నమోదు అయినాయి. వాటిలో ఇప్పటి వరకు 8 కే సులలో 30 రోజునల వ్యవధిలో పూర్తి బీమా నగదు రూ.5లక్షలు బాధజత కుటుంబానికి అందినవి, 6 కేసు లలో తక్షణ సహాయం క్రింద 10వేలు భీమా నగదును బాధిత కుటుంబానికి అందినవి. మిగతా కేసులలో బాధ తులకు వైఎస్ఆర్ బీమా సహాయం అందే విధంగా సంబంధిత శాఖ వారితో సంప్రదింపులు జరుపుతున్నారు.

## ఉగాది పండుగను పురస్కరించుకుని వీరభద్ర స్వామి నాటక ప్రదర్శన


స్వామివారికి ప్రత్యేక పూ జలు నిర్వహిస్తున్న దృశ్యం


నాటక ప్రదర్శన నిర్వహించడానికి సిద్ధమైన వేదిక

గార్లదిన్నె, మార్చి 22 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం కొండ కింద ఆంజినేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకుని వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాట కమును ఉచిత ప్రదర్శన చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. మొదటగా అందరికీ శోభకృత్ నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ అంచలంచలుగా అభివృద్ధి చెందుతున్నటువంటి టెక్నాలజీ కాలంలో సనాతన ధర్మాలు కాలగర్భంలో కలిసిపోయే విధంగా ఉన్నాయం టూ అందు లో భాగంగానే సాంప్రదాయాలను నాగరికతలను సాంస్కృతిక కళావేదికలను ప్రజలకు యువతకు వాటి ప్రాముఖ్యతను తెలిసే విధంగా ఇలాంటి నాటక ప్రదర్శనలు వేయడం ద్వారా సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చుకోవడం జరు గుతుందని తెలియజేస్తూ అలాగే మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రముఖ దేవాలయాలలో ఉగాది పండుగను పురస్కరించుకుని పూజా కార్యక్ర మాలలో పాల్గొని తీర్థప్రసా దాలు స్వీకరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ రహిత బ్యాంకు ఏర్పాటు అభినందనీయం
### - ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్



ఖిద్మత్ బ్యాంకును ప్రారంభిస్తున్న దృశ్యాలు

అనంతపురం కల్చరల్, మార్చి 22 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో పేదల సేవ కోసం ఏర్పాటు చేసిన వడ్డీ రహిత ఖిద్మత్ బ్యాంకు ప్రారంభించడం అభినందనీయమని ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్ తెలిపారు. బుధవారం నగరంలోని సూర్యగనర్ ఖిద్మత్ ఇస్లామిక్ బ్యాంకును ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ బ్యాంకు ఏర్పాటు పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్య అతిథి హెచ్‌డ బ్ల్యూఎస్ తెలంగాణ, ఎపి ప్రధాన కార్యదర్శి ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. ధనవంతులు వారి డబ్బును ఇస్లామిక్ బ్యాంకులో దాచు కోవడంతో పేదలకు సాయం చేయవచ్చని అన్నారు. నేడు సమాజంలో పేద లు మరింత పేదలు గాను, ధనవంతులు మరింత ధనవంతులుగాను మారు తున్నారని అన్నారు. ఖిద్మత్ బ్యాంకు ద్వారా వడ్డీ రహిత రుణా లను అందించి పేదల అభివృద్ధికి పాటు పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ ఇస్లామి హింద్ ప్రధాన కార్యదర్శి ఖరీముద్దీన్, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జమత్ జిల్లా అధ్యక్షులు యాసీర్, సభ్యులు రఫీ, హాజీపీర తదితరులు పాల్గొన్నారు.

## శిక్షను అనుభవించకుండా తప్పించుకు తిరుగుతున్న వ్యక్తి అరెస్టు


నింధితున్ని చూపుతున్న పోలీసులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

2014 సెప్టెంబర్ 14వ తేదిన ఓ వివాహితపై స్థానిక ఆర్టిసి బస్టాండ్ వద్ద అనంతపురంకు చెందిన గుణ అలియాజ్ మున్నా, జాఫర్‌లు దాడి చేసి హత్యాయత్నం చేశారు. ఈ ఘటనపై త్రీ టౌన్ పోలీసులు అప్పట్లోనే కేసు నమోదు చేసి నిందితులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. 2017వ సంవత్సరంలో గుణ అలియాజ్ మున్నాకు ఐదేళ్లు.. జాఫర్‌కు మూడేళ్ల జైలు శిక్ష పడింది. తనకు శిక్షా కాలం తగ్గించాలని కోరుతూ మొదటి ఎడిజె కోర్టులో జాఫర్ అప్పీల్ చేసుకున్నాడు. విచారణ అనంతరం మొదటి ఎడిజె కోర్టు వారు జాఫర్‌కి మూడు సంవత్సరాల జైలు శిక్ష నుంచి ఒక సంవత్సరం జైలు శిక్షను తగ్గించి సంబంధిత ట్రయల్ కోర్టులో సరెండర్ కావాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే జాఫర్ సంబంధిత కోర్టులో సరెండర్ కాకపోవడం వల న కోర్టు వారు అతనిపై ఎన్‌బిడబ్ల్యూ 2018లో జారీ చేశారు. అయినప్పటికీ అతను తప్పిం చుకు తిరుగు తున్నాడు. ఎన్‌బిడ బ్ల్యూ అమ లు పరచాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలు జారీ చేశారు. ఈ నేప థ్యంలో 3 టౌన్ ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీని వాసులు ఆధ్వర్యంలో ఎస్ఐ వలి బాషా, సిబ్బంది హెచ్‌సి శివయ్య, సాలప్ప, అన్వర్‌లు, కానిస్టేబుళ్లు నాగరాజు, రాజేంద్ర, బాబయ్య, రాజశేఖర్‌లు బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో అరెస్టు చేశారు.

## ఘనంగా ఉగాది సంబరాలు



ఉగాది సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అపుస్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా సంఘ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ వేంకటేశ్వర ప్రసాద్ అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో ఉగా ది సంబరాలు ఘనంగా నిర్వహించి ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సంఘ సంపర్క్ ప్రముఖ పసుపులేటి సత్యనారాయణ, నరేంద్ర, సుబ్రహ్మణ్యం, రాజేష్ కౌశిక్, కుమా ర్ తదితరులు పాల్గొన్నారు. మాటలో శుభం, మనసులో స్నేహం, ఆచరణ లో హితం కలిగే విధంగా ఈ శోభకృత్ నామ సంవత్సరంలో మనందరం సమాన హృదయంతో స్నేహంతో విద్వేషరహితులమై, మైత్రిభావంతో కూడిన దృష్టితో ప్రాణులన్నింటినీ చూస్తూ, ఈ జగతిలో అందరూ ఏ రుగ్మతలు లేకు ండా, ఒకరిపట్ల ఒకరు సుమనస్కులై ఉంటూ ప్రాంత, భాషాది బేధాలు లేకుండా కాలంలో వచ్చే పరిణామాలను అందిపుచ్చుకుని సఫలం చేసుకునే విధంగా భగవత్కృపను ఆర్థిస్తూ ఈ శోభకృత్ నామసంవత్సరంలో మనం దరం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుని కోరడం జరిగింది.

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం


వృద్ధునికి భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామం లోని లీలావతి వృద్ధాశ్రమంలో బుధ వారం యాడికి గ్రామానికి చెందిన ఎంఎ టిసి రామమోహన్ అన్నదాన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వా హకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. తన తండ్రి చిన్నరంగయ్య 7వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రామమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు చిన్నరంగయ్య కుమారులు రామమోహన్, సురేంద్ర, కుమార్తె శైలజ, కోడలు రోహిణి, మిత్రులు మోహన్, అరుణ్, వాసు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు


కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్

నార్పల రూరల్, మార్చి 22 ప్రభాతవార్త

నార్పల మండల ప్రజలకు జనసేన పార్టీ శింగన మల నియోజకవర్గం నాయకులు కొండిశెట్టి ప్రవీణ కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దనం ఉట్టిపడేలా తెలుగువారంతా జరుపుకునే శ్రీభోభకృత్ నామ ఉగాది పండుగ అందరికి అష్టైశ్వర్యాలు, ఆ యురారోగ్యాలు చేకూర్చాలని ఆయన తెలియచేశారు.

## యువగళం పాదయాత్రలో తెలుగుమహిళలు


మీడియాతో మాట్లాడుతు న్న తెలుగు మహిళలు

ఓబుళదేవరచెరువు, మార్చి 22, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఓడీచెరువు మండలానికి చెందిన తెలుగుమహిళలు చేయిచేయి కలుపుతూ ముందుకు దూసుకువెళుతున్నారు. మండల టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి మస్తాన మ్మ ఆధ్వర్యంలో మహిళా కార్యకర్తలు భాగ్యమ్మ, ఆఖిల, వెంకటమ్మ, రత్న మ్మ, మైమున్నిసా, సాలెమ్మ, శివమ్మ, కుమారి, ముంతాజ్, మల్లేశ్వరి, కలిమున్నిసాలు పాదయాత్ర . ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్ర పుట్టపర్తి నియోజకవర్గం ప్రారంభం నుంచి సత్యసాయి జిల్లా సరిహద్దుల వరకూ తాము లోకేష్ వెంటే నడుస్తామన్నారు. వైకాపా పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, దౌర్జన్యాలు, రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రజలకు వివరిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు తోనే సాధ్యం అని తెలియచేస్తామన్నారు.

## కమనీయం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కళ్యాణం


శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం


ఆకట్టుకుంటున్న కళాకారుల వేషదారణలు

యాడికి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయ ధర్మ కర్తల సంఘం సభ్యులు, గ్రామ భక్తులు, అర్చకుల ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవస్వామి కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వ హించారు. అర్చకులు మంత్రోచ్చారణ, భాజాభజంత్రీలు, మేళతాళాల నడుమ కోనాపురం వెంకటరమణ దంపతుల సమక్షం లో స్వామివారి కళ్యాణం జరిగింది. అనంతరం వివిధ వేషదారణల తో కళాకారులు చూపరు లను ఆకట్టుకున్నారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవం భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చెన్నకేశ వస్వామి ఆలయం ప్రధాన రహదారి, పురవీధుల గుండా రథోత్సవం సాగింది.

## శివాలయంలో ప్రత్యేకపూజలు


శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీశోభకృత్‌నామ తెలుగుసంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకుని పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఉదయం స్వామి వారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు అభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీత రామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## యల్లనూరులో ఘనంగా ఉగాది సంబరాలు


శ్రీలక్ష్మీవేంకటరమణ స్వామిని అలంకరించిన దృశ్యం


శ్రీఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని కోటవీధిలో వెలసిన శ్రీలక్ష్మీవేంకట రమణస్వామి ఆలయంతో పాటు శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీశోభ కృత్‌నామ తెలుగు సంవత్సరాది పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## భూగర్భజలాల అభివృద్ధి
### - సంతోషం వ్యక్తం చేసిన రైతులు


సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు అభిషేకం చేస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని యాడికి కుడి, ఎడమకాలువలకు గత నాలుగు రోజుల నుండి సాగునీరు వస్తున్న విషయం పాఠకులకు విదితమే, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పిఎబిఆర్ జలాలతో యాడికి మండల వ్యాప్తంగా కాలువల ద్వారా సాగునీరు ప్రవహిస్తున్నట్లు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా చందన గ్రామానికి చెందిన పలువురు రైతులు ఉగాది పండుగను పురస్కరించుకుని కాలువ వద్దకు వెళ్లి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు పాలు, జలాలతో అభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. తమ పొలాల్లోని బోరుబావుల్లో నీరు సమృద్ధిగా వుందని ఫలితంగా పంటలు సాగుకు తోడ్పడుతుందని రైతులు తెలియచేశారు.

## శ్రీశోభకృత్ నామ సంవత్సర పంచాంగశ్రవణం


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని అలంకరించిన దృశ్యం


అర్చకులు మురళిస్వామిని సత్కరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

ఉగాది పర్వదినాన్ని పుర్కరించుకుని పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయంలో బుధవారం శ్రీశోభకృత్ తెలుగునూతన సం వత్సర పంచాంగశ్రవణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు మురళిస్వామి చదివి వినిపించారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారికి అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆల యానికి వచ్చిన సుహాసినిలకు పసుపు, కుంకుమ, పుష్పాలు, తిరుమల తిరుపతి పద్మావతి అమ్మవారి పసుపుతాడును ఆలయ కమిటీచైర్మన్ సతీమణి, మహిళా కమిటీ సభ్యులు అందచేశారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ మునివేలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రధాన అర్చకులు మురళి స్వామిని సన్మానిం చారు. అదేవిధంగా ఆలయం ఆవరణలో భక్తుడు చాయమ్మ నరసింహారెడ్డి సహకారంతో దాదాపు 60 వేల రూపాయలతో నూతన ంగా ఏర్పాటు చేసిన ఐదు లైట్ల విద్యుత్ స్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, కమిటీసభ్యులు నాగిశెట్టి సంజన్న, భూమా హరి, కనకాద్రి లక్ష్మీదేవి, మధ్యాల లత, మల్లెల నారాయణమ్మ, సందేపాకుల రమాదేవి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## తాడిపత్రి గ్రిల్‌వర్క్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక


కార్యక్రమంలో మాట్లాడుతున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

తాడిపత్రి గ్రిల్‌వర్క్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆం జనేయులు, తాడిపత్రి భవన నిర్మాణ కార్మి కుల సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షులు వెం కట్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఇందులో భాగంగా యూనియన్ అధ్యక్షునిగా సాదిక్‌వలిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుళ్లాయప్ప, తాడిపత్రి బేల్దారి సంఘం అధ్యక్షులు గంగయ్య, గ్రానైట్ మార్బుల్ ఫ్లోరింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఎండి రఫీ, ఎలక్ట్రీషియన్ అండ్ ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షులు రవికుమార్, ఎలక్ట్రీషియన్ గౌరవా ధ్యక్షులు బాబా, కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, పెయిం టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షరీఫ్, గ్రిల్‌వర్క్ కార్మికులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు


స్వామివారిని ఊరేగిస్తున్న దృశ్యం

యాడికి, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన, నిట్టూరు. తదితర గ్రామాల్లోని ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఉగాది పండుగను పురస్కరించుకుని అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆయా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చ కుల ఆధ్వర్యంలో ఆలయాలను శోభా యమానంగా అలంకరించారు. యాడి కి శ్రీలక్ష్మీచె న్నకేశవస్వామి ఆలయం, పెద్దమ్మ ఆలయం, శ్రీఆంజనేయ స్వామి ఆలయం, శ్రీచౌడేశ్వరిదేవి ఆల యం, శ్రీవాసవిమాత ఆలయం, కోన రోడ్డు లోని శ్రీఅంబాభవాని దేవాల యం, శ్రీరాముని ఆలయం, పెద్దపేట శ్రీఆంజ నేయస్వామి, తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సర్పంచు సొంత ఖర్చుతో వీధిదీపాలు ఏర్పాటు


వీధి దీపాలు వేయిస్తున్న సర్పంచు రామాంజుల రెడ్డి

యల్లనూరు, మార్చి 22 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం గ్రామంలో సర్పంచు రామాంజులరెడ్డి ఉగాది పండుగను పురస్కరించుకుని సొంత ఖర్చుతో వీధి దీపాలను ఏర్పాటు చేయించారు. గ్రామంలో దాదాపు 30 వీధి దీపాలు పనిచేయక పోవడంతో సర్పంచు దాదాపు 50 వేల రూపాయలు వ్యయం చేసి వీధి దీపాలు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకవస్తే సమస్య పరిష్కరిస్తానని ఆయన తెలియచేశారు. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు సర్పంచుకు ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## శ్రీశోభకృత్‌నామ సంవత్సరం అందరికి శుభాలు చేకూర్చాలి
### - వైసిపి నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష


వైసిపి నాయకులు హీరాపురం ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీశోభకృత్ తెలుగు నూతన సంవత్సరం ప్రజలందరికి శుభాలు చేకూర్చాలని వైసిపి నాయకులు, 2వవార్డు కౌన్సిలర్ హీరాపురం ఫయాజ్‌బాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రజలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశా రు. ప్రజలందరు సుఖశాంతులతో మెలగాలన్నారు. ఈ ఏడాది పాడిపంటలతో అం దరూ సుభిక్షంగా వుండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన హిందువులకు ఉగాది శుభా కాంక్షలు తెలియచేశారు.

## సొంత నిధులతో మసీద్‌కు పెయింటింగ్


నూతన రంగులతో ముస్తాబైన మసీద్

నంబులపూలకుంట, మార్చి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎన్‌రెడ్డి వారిపల్లిలోని మసీద్‌కు రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక బీజేపి పార్టీ మైనార్టీ మోర్చా జనరల్ సెక్రటరీ షేక్ బాబ్‌జాన్ తన సొంత నిధులతో రూ.20 వేలు వెచ్చించి పెయింట్ వేయించడం జరిగింది.

## వైభవంగా ఉగాది సంబరాలు
### - భక్తులతో పోటెత్తిన ఆలయాలు


యల్లమ్మతల్లికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, మార్చి 22 ప్రభాతవార్త

తెలుగువారి నూతన సంవత్సరం శ్రీశోభకృత్‌నామ సంవత్సర ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆలయాలు బుధవారం భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయాయి. ఉదయమే భక్తులు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి పెద్దఎత్తున ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించారు. ఇందు లో భాగంగా పట్టణంలోని సుంకులమ్మ పాలెంలో వెలసిన శ్రీసుంకు లమ్మ తల్లి, శ్రీపెద్దమ్మతల్లి, గానుగవీధిలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి, రెడ్డివారి పాలెం లో వెలసిన పెద్దమ్మతల్లి, పుట్లూరు రోడ్డులో వెలసిన యల్లమ్మతల్లి ఆలయాలతో పాటు ఇతర ప్రాంతాల్లో వెలసిన అమ్మవార్ల ఆలయాలు, పురాతన ఆల యాలైన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి, శ్రీచింతల వేంకటరమణ స్వామి ఆల యాలు భక్తుల రద్దీతో పోటెత్తాయి. పెద్దఎత్తున భక్తులు ఆయా ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించు కున్నారు. అనంతరం హాజరైన వారికి తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా కృష్ణాపురం జీరోరోడ్డులో వున్న శ్రీగంగాభవాని దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా శ్రీకాలభైరవస్వామి ఉత్సవాలు


శ్రీకాలభైరవ స్వామికి పూజలు చేస్తున్న దృశ్యం

పుట్లూరు, మార్చి 22 ప్రభాతవార్త

శ్రీశోభకృత్ నామ సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకుని మండలంలోని చింతకుంట గ్రామంలో వెలసిన శ్రీకాలభైరవ స్వామి ఉత్స వాలు బుధవారం అంగ రంగవైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం తెల్లవారుజాము నుండే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు స్వామివారికి బోనాలు సమర్పించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి శ్రీకాలభైరవస్వామి, బీరప్పస్వామి, కొనంగినురయ్య, నడిగడ్డప్ప స్వామివా ర్లను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.